నవభూమి
హైదరాబాద్
18 జూన్ ,2025 బుధవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in

### ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి

# రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీలో చేరిక

## పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు, కేంద్రమంత్రి జయంత్ సింగ్ చౌదరి

హైదరాబాద్-నవభూమిబ్యూరో

ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ వేత్త, ఫ్యూచరిస్ట్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ సింగ్ చౌదరి స్వయంగా పార్టీ కండువా కప్పి డాక్టర్ గోపాల్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ చేరికతో పార్టీకి తెలంగాణ లో సామాజిక, పర్యావరణ, విద్యా రంగాల్లో మరింత పట్టు లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్రమంత్రి జయంత్ సింగ్ చౌదరి డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం కేంద్రమంత్రి తిరుగుప్రయాణం సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ లోక్ దళ్ తెలంగాణ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని జయంత్ సింగ్ చౌదరికి పరిచయం చేశారు. డాక్టర్ గోపాల్ రెడ్డి గత 35 సంవత్సరాలుగా విద్యా, పర్యావరణ రంగాలలో చేసిన కృషిని, ఆయన



నిస్వార్థ సేవలను దిలీప్ కుమార్ వివరించారు. కాగా గోపాల్ రెడ్డి నియామకం తక్షణమే అమలయ్యేలాచర్యలు తీసుకోవాలని జయంత్ సింగ్ సూచించారు.

"డాక్టర్ గోపాల్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడు, అంకితభావం గల వ్యక్తి మా పార్టీలో చేరడం మాకు గర్వకారణం" అని జయంత్ సింగ్ చౌదరి ఈ



సందర్భంగా పేర్కొన్నారు. డాక్టర్ గోపాల్ రెడ్డి ఆలోచనలు, కార్యాచరణ పార్టీకి కొత్త దిశానిర్దేశం చేస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చేరికతో తెలంగాణ లో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ సామాజిక, పర్యావరణ, విద్యా సమస్యలపై మరింత బలమైన గొంతుకను వినిపించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయనకున్న విస్తృత



అనుభవం, ప్రజల్లో ఉన్న విశ్వసనీయత పార్టీ బలోపేతానికి, ప్రజల్లోకి పార్టీ సందేశాన్ని మరింత ప్రభావవంతంగా తీసుకెళ్లడానికి దోహదపడతాయని భావిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, నాణ్యమైన విద్య వంటి అంశాలపై ఆయనకున్న లోతైన అవగాహన పార్టీ విధాన రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా, కేంద్రమంత్రి జయంత్ సింగ్ చౌదరిని దిలీప్ కుమార్, డాక్టర్ గోపాల్ రెడ్డి తోపాటు రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ మహిళా అధ్యక్షురాలు కపిలవాయి ఇందిరా, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్



వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య పోలేబొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చేరిక పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. రానున్న రోజుల్లో తెలంగాణలో రాష్ట్రీయ లోక్ దళ్ విస్తరణకు ఈ చేరిక ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేసేందుకు కోమటిరెడ్డి చేరిక ఊతమిస్తుందని ఆ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్.!

- ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనిబ్లెయిర్‌తో భేటీ
- పార్టీ అధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను కలవనున్న సీఎం
- పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని సమాచారం
- రేపు, ఎల్లుండి రెండ్రోజులపాటు అక్కడే ఉండనున్నట్టు సమాచారం

హైదరాబాద్-నవభూమిబ్యూరో: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు, ఎల్లుండి రెండ్రోజులపాటు అక్కడే ఉండనున్నట్టు సమాచారం. పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని తెలిసింది. అలాగే పార్టీ అధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనిబ్లెయిర్‌తో సీఎం



రేవంత్ సమావేశం కానున్నట్టు సమాచారం.

టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ)అనే ఎన్‌జీవోను బ్లెయిర్ నడిపిస్తున్నా రు. ఇది అనేక దేశాల్లో పనిచేస్తోం ది. ఈ క్రమంలో ఆయనతో భేటీ అయి పలు విషయాలపై చర్చించనున్నారు. కాగా ఏపీ టీడీపీ మంత్రి లోకేశ్ కూడా టోనిబ్లెయిర్‌తో సమావేశమవనున్నట్టు తెలిసింది.

### జీహెచ్‌ఎంసీలో

# ఏసీబీ దాడులు

- ఏఈఈ స్వరూప లంచం తీసుకుంటుండగా అరెస్ట్
- పనుల కొలతల నమోదుకు కాంట్రాక్టర్ నుంచి రూ.1.20 లక్షల డిమాండ్
- బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు
- జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏఈఈ
- అవినీతి నిరోధక శాఖ అధికారుల అదుపులో స్వరూప

హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్ నగరంలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా, కాప్రా జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఒక అధికారిణి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.



కాప్రా సర్కిల్ పరిధిలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈఈ)గా పనిచేస్తున్న బి. స్వరూప, ఒక కాంట్రాక్టర్ పూర్తి చేసిన పనులకు సంబంధించిన కొలతలను ఎం-బుక్ లో నమోదు చేయడానికి రూ. 1,20,000 లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

బాధిత కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో కాప్రాలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంపై మంగళవారం దాడి చేశారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం, కాంట్రాక్టర్ నుంచి ఏఈఈ స్వరూప రూ. 1,20,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏఈఈ స్వరూపను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆమెపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్17:** ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో, ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న లేదా ప్రయాణిస్తున్న తెలంగాణ వాసులు,విద్యార్థులకు సహాయం అందించేందుకు, తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది.విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రెండు దేశాల భారత రాయబార కార్యాలయాల నుంచి లభించిన తాజా సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు తెలంగాణకు చెందిన ఎవరూ ప్రభావితమైనట్టు సమాచారం లేదు. అయినప్పటికీ, భవిష్యత్ పరిణామాల దృష్ట్యా ముందు జాగ్రత్తగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడమైనది ముఖ్యమంత్రిఏ.రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో, ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైతే తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.సహాయం కోసం ప్రజలు క్రింది నెంబర్లను సంప్రదించవచ్చు:శ్రీమతి వందన,పి.ఎస్, రెసిడెంట్ కమిషనర్ - 91 9871999044 శ్రీ జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ - 91 9643723157 జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ - 91 9910014749 శ్రీ సిహెచ్. చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి - 91 9949351270

# 3 ఎకరాల వరకు రైతు భరోసా నిధుల జమ

**ఈ రోజు 1551.89 కోట్లు విడుదల**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 17:** ఈ రోజు 3 ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని, అందుకోసం 1551.89 కోట్లు విడుదల చేశామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.హైదరాబాద్ 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశామన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా మంత్రిపేర్కొన్నారు.

# ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూన్ 17:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.





# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

◆ ఆయా జిల్లా కలెక్టర్‌లకు మంత్రి పొంగులేటి దిశానిర్ధేశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 17** హైదరాబాద్ :- తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించారు.

కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డి, స్టాంప్స్ %ఽ% రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ మంగళవారం సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములకు సంబంధించి రైతులు అనుభవించిన కష్టాలకు, బాధలకు విముక్తి కల్పించేలా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు





అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలై ఏడాదిన్నర అవుతుందని ఎవరూ ఊహించని రీతిలో భూ సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం







రూపొందించిన పథకాలను అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని సూచించారు.

# గవర్నర్ భారత్ సేవశ్రమం సంఘం వార్షిక నోట్‌బుక్ పంపిణీ డ్రైవ్ ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 17:** భరత్ సేవశ్రమం సంఘం యొక్క హైదరాబాద్ శాఖ తన వార్షిక ఉచిత మాస్ నోట్బుక్ పంపిణీ కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని సోమజిగుడాలోని రాజ్ భవన్ హైస్కూల్లో ప్రారంభించింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, నోబెల్ చొరవను ప్రారంభించాడు నిస్వార్థ సేవ ద్వారా విద్యకు మద్దతు ఇవ్వడంలో సంఘా యొక్క ప్రయత్నాలను ప్రశంసించారు.ఈ సందర్భంగా, గౌరవ గవర్నర్, శ్రీ ఎం. డానా కిషోర్, ఐఎఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ గవర్నర్, హైదరాబాద్ ఆశ్రమ కార్యదర్శి స్వామి మునిష్వరానందజీ మహారాజ్, స్వామి వెంకట్వరానందజీ మహారాజ్, 4,000 పొడవైన నోట్ పుస్తకాలకు స్వామి వెంకట్వరానందజీ మహారాజ్ 1,600 షార్ట్బుక్లను పంపిణీ చేశారుభవన్ హై స్కూల్.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గవర్నర్ నాణ్యమైన విద్యను అందించడంలో విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుల అంకితమైన ప్రయత్నాలను ప్రశంసించారు. పాఠశాల యొక్క గొప్ప విద్యా పనితీరును, ముఖ్యంగా 10 వ తరగతి బోర్డు పరీక్షలలో ఆకట్టుకునే పాస్ శాతాన్ని ఆయన ప్రశంసించారు జిల్లాలో అగ్రశ్రేణి ర్యాంకును సాధించినందుకు పాఠశాలను అభినందించారు. నిరంతర నిబద్ధతతో, రాబోయే సంవత్సరంలో పాఠశాల 100% పాస్ ఫలితాలను సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేసిన విజ్ఞప్తికి ప్రతిస్పందిస్తూ, గవర్నర్ సంస్థ అభివృద్ధికి తన మద్దతును హామీ ఇచ్చారు. కొత్తగా నిర్మించిన తరగతి గదుల కోసం ఫర్నిచర్, మినీ ఇండోర్ స్టేడియం-కమ్-ఆడిటోరియం తన విచక్షణతో కూడిన నిధుల నుండి షేడెడ్ స్టేజ్ అందించబడుతుందని





ఆయన ప్రకటించారు.దాని కొనసాగుతున్న డ్రైవ్‌లో భాగంగా, సంఘం తెలంగాణలోని వివిధ జిల్లాల్లోని విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేస్తూనే ఉంటుంది, విద్యా సాధికారత సమాజ సంక్షేమం పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

# శ్రీ శ్రీ చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- జూన్ 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా శ్రీ శ్రీ చిత్తరమ్మ తల్లిని



దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులుమంగళవాయిద్యాలు, కలశంతో ఘస్వాగతం పలికారు..వేద పండితుల ఆశీర్వచనాల మధ్య అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, బాలరాజ్ గార్లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## శ్రీశ్రీ విద్యారణ్య పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్– జూన్ 17:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ శ్రీ విద్యారణ్య పితాధిపతి ఆశీస్సులు తీసుకున్నారు/నవభూమి కుత్బుల్లాపూర్,

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు




**కుత్బుల్లాపూర్– జూన్ 16:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం ఏర్పాటుచేసినరక్తదానశిభిరంలోపార్టీశ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు వారి రక్తన్ని దానం చేశారు..ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కారించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

### టూరిజం ప్లాజాలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీలు

### రెస్టారెంట్ పర్యాటకులతో మాట్లాడిన మంత్రి



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 17:** టూరిజం ప్లాజా హొటల్స్‌లో పరిశుభ్రత పాటించాలని, ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బేగంపేటలోని టూరిజం ప్లాజా హొటల్ లో మంగళవారం ఉదయం మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ అంతా కలియతిరుగుతూ.. ఆహార పదార్థాలను, కిచెన్ ను పరిశీలించారు. . అల్పాహారం చేస్తున్న పర్యాటకులు, అతిధులతో మంత్రి జూపల్లి మాట్లాడారు. ఆహార నాణ్యత, రుచి గురించి ఆరా తీశారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. హరిత హొటల్స్ లో సౌకర్యాలు, ఆహార నాణ్యతపై నిరంతరం పరిశీలన కొనసాగిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యాటకులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత హొటల్స్ నిర్వాహకులపై ఉందని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదాయం పెంచడంతో పాటు పర్యాటకులు, అతిధుల కోసం మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని అన్నారు. ఆహ్లాదకరమైన వాతారణం ఉండేలా హరిత హొటల్స్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు.

# మొక్కలు నాటిన చేతులకు దండాలు

◆ బాలాజీనగర్‌లో వడ్డేపల్లి రాజేశ్వరరావు చేపట్టిన పర్యావరణ హిత కార్యక్రమం





**కూకట్‌పల్లి, జూన్ 17 నవభూమి ప్రతినిధి :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల విజయవంతమైన పాలనను పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్‌లోని కేపీహెచ్బీ కాలనీ రోడ్ నం.2 వద్ద ధనలక్ష్మి గ్రౌండ్‌లో బీజేపీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమదైన దోహదం అందించారు. అనంతరం గ్రౌండ్‌లో వ్యాయామం చేస్తున్న ప్రజలను అభినందించిన ఆయన, ఆరోగ్యమే మహాభాగ్యం, మొక్కలు మనకు ఆక్సిజన్ ఇచ్చే జీవనదాయినులన్నారు. మన భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటాలని సూచించారు. కార్యక్రమ అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి జరిగిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధి, బీజేపీ విధానాలు, ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న యోజనలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షుడు జి.వినోద్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఆకుల రాము, వేణుగోపాల్, సీనియర్ నాయకులు భగవంత్ రెడ్డి, సూరిబాబు, వెంకటరమణ, డివిజన్ నాయకులు లక్ష్మీ నాగేశ్వర్ గుప్తా, టి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి గాంధీ ముబారక్ చెక్కుల పంపిణీ









**మేడ్చల్ – జూన్ 17:(నవభూమి ప్రతినిధి)** ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం లో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఎంపీ ఈటెల రాజేందర్ చామకూర మల్లారెడ్డి మేడ్చల్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి , కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ లో అదేవిధంగా విలీనం అయినా గ్రామాలకి 68 చెక్కులు అందజేశామని తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల వివాహానికి ఆర్థిక సహాయం అందించడం. ఈ పథకం ద్వారా, బాలికల చదువుకు, ఆరోగ్యం ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుంది. ముఖ్యంగా, ఇది బాల్య వివాహాలను నివారించడానికి కూడా ఉపయోగపడుతుంది, ఎందుకంటే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండాలి. కళ్యాణ లక్ష్మి పథకం మహిళలను సాధికారికంగా ఆర్థికంగా స్వతంత్రంగా చేస్తుంది. ఈ పథకం అమలు ద్వారా, తెలంగాణ రాష్ట్రంలో పెళ్లి చేసుకోబోతున్న వధువులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. వధువు తల్లి యొక్క బ్యాంక్ ఖాతాకు ఆర్థిక నిధుల వంటి ప్రోత్సాహకాలు అందించబడతాయి, తద్వారా వధువు వివాహం సజావుగా ఆస్తి కారణంగా ఎలాంటి ఆటంకం లేకుండా జరుగుతుందని తెలుపుతూ సిఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ , మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ కీసర ఆలయ ధర్మకర్త అమర్ డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు ఉపాధ్యక్షుడు నాగరాజు సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి గ,మాజీ సహకార బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు నర్సింగ్ రావు , సీనియర్ నాయకులు మాధవ రెడ్డి , యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ వెంకట్ రెడ్డి సల్మాన్ అధికారులు, వివిధ హొదాలో ఉన్న నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మన్సురాబాద్ బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మేనేని ప్రవీణ్ రావు

**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి 17 జూన్** భారతీయ జనతా పార్టీ మనసురాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ బాధ్యతను సద్వినియోగం చేసుకుంటూ, పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని మీకు మాటిస్తున్నాను. మనసురాబాద్ డివిజన్లో ప్రతి గడపగడపకు బిజెపి పార్టీని బలోపేతం చేయడమే నా ముఖ్య ఉద్దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ లో అధికారంలోకి రావడం ఖాయం ఈ సందర్భంగా, నాకు ఈ అవకాశం కల్పించిన మా డివిజన్ అధ్యక్షులు లిహరీష్ రెడ్డి , కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డిలి , జిల్లా అధ్యక్షులు లివనపల్లి శ్రీనివాస్ రెడ్డిలి నాకు సహకరించిన మిత్రులందరికీ పేరు పేరు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 17:** అల్వాల్ సర్కిల్ టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు మూడు డివిజన్ల నాయకులు కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి సబితా అనిల్ కిషోర్ ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ డోలి రమేష్ అనిల్ కిషోర్ గౌడ్ శరణ్ గిరి యాదగిరి గౌడ్ లక్ష్మణ్ యాదవ్ పరమేష్ సత్యనారాయణ సూర్య ప్రకాష్ రెడ్డి సాజిత్ ప్రభాకర్ సరిత సులోచన పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.కార్పొరేటర్ విజయశాంతి ఆధ్వర్యంలో అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు, మరోవైపు ప్రభుత్వ పాఠశాలలో నోట్బుక్ లో పంపిణీ చేశారు

## మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికను సందర్శించిన

### జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 17 :** మచ్చ బొల్లారం డివిజన్ హిందూ స్మశాన వాటికను అధికారులతో కలిసి దర్శించిన కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. హిందూ స్మశాన వాటిక ను అభివృద్ధి చేసి స్థానికులకు అన్ని రకాల ఉపయోగపడేలా చూసుకోవాలని అధికారులను ఆయన కోరారు. మంగళవారం మచ్చు బొల్లారంలోని హిందూ స్మశాన వాటికలో పర్యటించారు..ముఖ్యంగా బోర్వెల్ వేయాలని (ఆర్చ్) ముఖద్వారం, వేరువేరుగా స్త్రీలకు పురుషులకు స్నానాల గదులను కల్పించాలని, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, వాకింగ్ పాత్, మొక్కలతో సుందరీకరణ చేయాలని ఆయనకు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,బొబ్బిలి సురేందర్ రెడ్డి వెంకటేష్ గౌడ్ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ మెంబర్లు పిడి అశోక్ కుమార్, ఏ నర్సింగ్ రావు, పుట్నాలకృష్ణ ,ఆనంద రెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్సింగ్, పాండురంగా రావు, కే నర్సింగరావు ,యాదగిరి అధికారులు ,ఈ ఈ శ్రీకాంతి, డి ఈ రఘు ఏ ఈ రవళి తదితరులు పాల్గొన్నారు.





## జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో

# ఈజీ కోర్సుల ప్రవేశ పరీక్షలు

◆ **టిజి పీజిసెట్ 2025 ప్రథమదశ పరీక్షలు విజయవంతం**




**కూకట్పల్లి, జూన్ 17 (నవభూమి ప్రతినిధి) :** టిజి పీజిసెట్ 2025 ప్రవేశ పరీక్షలు మంగళవారం జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూహెచ్) ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి తరఫున ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, డీ ఫార్మసీ (పీజీ) కోర్సులలో పూర్తి కాల ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన పరీక్షలు రెండు సెషన్లలో సాగాయి. ప్రథమ సెషన్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్) ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, రెండో సెషన్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు జరిగింది. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బలకిష్టారెడ్డి, జేఎన్టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ విజయ కుమార్ రెడ్డి, రెజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ అరుణ కుమారి తదితరులు పరిశీలించారు.మొదటి సెషన్లో హైదరాబాద్లో 3464 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 3002 మంది హాజరయ్యారు. వరంగల్లో 650 మంది నమోదు కాగా 586 మంది హాజరయ్యారు. మొత్తం 4114 మంది రిజిస్ట్రేషన్ చేయగా 3588 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరు శాతం: 87.21శాతం ఆఫ్టర్నూన్ సెషన్లో హైదరాబాద్లో 6539 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 5891 మంది హాజరయ్యారు. వరంగల్లో 1214 మంది నమోదు కాగా 1125 మంది హాజరయ్యారు. మొత్తం 7753 మంది రిజిస్ట్రేషన్ చేయగా 7016 మంది హాజరయ్యారు. హాజరు శాతం: 90.49 శాతం నమోదయింది.

# వర్ష కాలానికి ముందే చర్యలు తీసుకోండి

◆ **పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాలు**



**కూకట్పల్లి, జూన్ 17 నవభూమి ప్రతినిధి :** కూకట్పల్లి (పార్ట్), వివేకానందనగర్, హైదర్నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగంతో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. కాలనీల్లో రోడ్ల సమస్యలను ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుని వేగంగా పూర్తి చేయాలని, మంజీర రోడ్డుపై పనులలో ఆలస్యం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అసంపూర్ణంగా ఉన్న రోడ్ల పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైనచోట కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి నీటి ప్రవాహం నిర్బంధించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, సమస్య తలెత్తగానే స్పందించేలా ఉండాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఈ ఈ గోవర్ధన్, ఈ ఈ కిష్టప్ప, డి ఇ ఆనంద్, ఏ ఈ రాజీవ్, ఏ ఇ నిఖిల్, ఏ ఇ శ్రావణి, ఏ ఇ సాయి ప్రసన్న పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్తో పిఏసి చైర్మన్ గాంధీ సమీక్ష

◆ **పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలి** ◆ **సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

◆ **వర్షాకాలం నేపథ్యంలో మాన్సూన్ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలి**

**కూకట్పల్లి, జూన్ 17 నవభూమి ప్రతినిధి** :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, డిప్యూటీ కమిషనర్ గంగాధర్లతో జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ%ూ% కూకట్పల్లి (పార్ట్), వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ, హైదర్నగర్ డివిజన్లలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించామని తెలిపారు. పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కులబస్తీ వరకు ఎల్లమ్మ బండ రోడ్డులో విద్యుత్ స్తంభాల స్థానభ్రంశం, డివైడర్ మధ్య సుందరీకరణ పనులు చేపట్టాలని, బాగ్ అమీర్ నుంచి హైదర్నగర్ మహీంద్రా షోరూమ్ వరకు సర్వీస్ రోడ్డు పునరుద్ధరణ చేయాలని సూచించారు. హైదర్నగర్ మిత్ర హిల్స్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ రోడ్డు విస్తరణ, లేక్ వ్యూ బార్ నుంచి నవోదయ కాలనీ మీదుగా ప్రేమ్ సరోవార్ వరకు లింక్ రోడ్డు నిర్మాణం తక్షణమే ప్రారంభించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మాన్సూన్ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని గాంధీ సూచించారు. చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, అభివృద్ధిలో రాజీపడకూడదన్నారు. పిఏసి చైర్మన్ సూచనలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఈ ఈ గోవర్ధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి గొప్ప ఆదరణ

## పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్‌పల్లి, జూన్ 17 నవభూమి ప్రతినిధి :** కూకట్పల్లి మండలంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో శంషిగూడకు చెందిన కట్ట ప్రసాద్ రావు వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయగా, మంజూరైన రూ.40,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, అనారోగ్యం బారిన పడినవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, ఆయన మార్గదర్శనంలో పేదలకు నిస్వార్థంగా సహాయమే మా సంకల్పంమని అన్నారు. నిరుపేదలకు ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చులకు ఆర్థిక సాయం అందించేందుకు సీఎం ఆర్ ఎఫ్ అనేక మందికి ఉపశమనం కలిగిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గవ్యాప్తంగా వందలాది కుటుంబాలకు ఈ నిధి ద్వారా మద్దతు అందించామని పేర్కొన్నారు. వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యే గాంధీకి కట్ట ప్రసాద్ రావు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, పోతుల రాజేందర్, పురెందర్ రెడ్డి, చాట్ల రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మమాట- అంగన్‌వాడి బడిబాట



**కుత్బుల్లాపూర్ - జూన్ 17:(నవభూమి ప్రతినిధి)** సూరారం లో అమ్మమాట-అంగవాడి బడిబాట కార్యక్రమంను కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రారంభించారు.ప్రతి రోజు అంగవాడి కేంద్ర లో సూపర్ వైజర్స్ హేల్పర్స్ సిడిఎం మేడమ్ బస్తీ పెద్ద లు,ఎల్ మాస్, వార్డు మెంబర్, పిల్లలు,వారి తల్లిదండ్రులు కలిసి ,అంగన్ వాడి బడిబాటర్యాలీనిర్వహించారు.అర్హులైనా పిల్లలను వారి తల్లి తండ్రులు అంగన్ వాడి సెంటర్ లో పేర్లు నమోదుచేసుకోవాలన్నారు.అంగవాడి సెంటర్ లో ఆంటీ పాటలతో పాటు, విద్యనుఅందించడంజరుగుతుందన్నారు.

# జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్-నవభూమి:** ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చర్లపల్లి డివిజన్ లో పర్యటించినప్పుడు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు,సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు,ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.



## నవభూమి కథనానికి స్పందన...

# క్రీడా ప్రాంగణం శుభ్రం చేసిన మున్సిపల్ అధికారులు






**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** చెత్త మైదానమే, పారిశుద్దానికి నోచుకోని క్రీడా ప్రాంగణం అనే శీర్షికతో నవభూమి పత్రికలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తిలో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణం చెత్తతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది.క్రీడా ప్రాంగణం చుట్టూ పక్కల ఉన్న ప్రజలు కొన్ని రోజులనుండి ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయంపై నవభూమిలో ప్రచురితమైన వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు మంగళవారం రోజు జేసీబీ సహాయంతో అక్కడ పడేసిన భవన శిధిలాలు చెత్తను తొలగించి చుట్టూ పక్కల ఉన్న ప్రజలకు చెత్తను వేస్తె జరిమానా విధిస్తామని తెలిపారు. ఇకపై క్రీడా ప్రాంగణంలో ఎవరైనా చెత్తవేస్తె చెట్టరిత్యమైన చర్యలు తీసుకుంటామని కమీషనర్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.



## జెఎన్‌టియుహెచ్‌లో

# డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన సదస్సు

- డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక సమస్యలు, మానసిక ఒత్తిడులు, చట్టపరమైన శిక్షలు వంటి నష్టాలు
- అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ సరఫరాపై అవగాహన పెంచుకోవాలని పిలుపు
- సూపరింటెండెంట్ అభిష్ చక్రబర్తి ముఖ్య సందేశం

**కూకట్‌పల్లి , జూన్ 17 నవభూమి ప్రతినిధి :** మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, విద్యాభ్యాసం, ఉద్యోగం, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు అన్నింటి మీదే భయంకర ప్రభావం పడుతుంది అని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సూపరింటెండెంట్ శ్రీ అభిష్ చక్రబర్తి స్పష్టం చేశారు. జవాహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జూన్ 17న నిర్వహించిన మాదకద్రవ్య వినియోగ వ్యతిరేక అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 20న జరగనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవగాహన సమావేశాన్ని జేఎన్టీయూహెచ్ యూజీసీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అభిష్ చక్రబర్తి, డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక సమస్యలు, అవయవాల నష్టాలు, మానసిక ఒత్తిడులు, చట్టపరమైన శిక్షలు వంటి అనేక ప్రమాదాల గురించి విద్యార్థులకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్ బానిసలకు అందిస్తున్న పునరావాస, మానసిక నిపుణుల సహాయం, వైద్య సేవల గురించి వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్‌కి నో చెప్పండి అనే స్పష్టమైన సందేశాన్ని యువత కు అందించారు. అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ సరఫరాపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నియంత్రణ, వాణిజ్యం, చట్టపరమైన వ్యవహారాలపై వారు అడిగిన ప్రశ్నలకు ఇన్స్పెక్టర్ మిస్టర్ అనిల్ సమాధానమిచ్చారు.. ఈ కార్యక్రమాన్ని సి ర్ సి ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ వి. పార్వతి సమన్వయం చేయగా, డా. ఎన్.వి.ఎస్.ఎన్. లక్ష్మి ( హెచ్, ఎస్ ఎస్ హెడ్) తో పాటు పలు విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






# అరుణాచలేశ్వరున్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్ -నవభూమి:** అరుణాచలం లోని అరుణాచలేశ్వరున్ని ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్,కడ్తాల్ రాజేష్, స్థానిక చిత్తూరు జిల్లా నాయకులు లీలా కుమార్, చక్రవర్తి లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణాచలం ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అరుణాచలం దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



# మన్సూరాబాద్ అంగన్వాడి పాఠశాల కేంద్రం పరిశీలన

## బీజేవైఎం యువనాయకుడు సోమనాథ్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 17 జూన్** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఎల్.బి నగర్ -1, మన్సూరాబాద్ బీసీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలన చేయడం జరిగింది. అనంతరం బీజేవైఎం యువ నాయకుడు సోమనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలల ను మరింత అభివృద్ధి చేయడంలో అనునిత్యం నా వంతు కృషి చేస్తానని. అదేవిధంగా విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా రెడ్డి,సరిత, స్వరాజ్యం,అంగన్వాడి టీచర్ సుమతి మరయు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీమతి నందికొండ గీతారెడ్డి , డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, బీజేవైఎం నాయకులు అమరేష్,సాయిరాం గౌడ్, పారంద సాయి, అవినాష్, ఇతర సీనియర్ బీజేపీ కార్యకర్తలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్లు నాటాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 17:(నవభూమి ప్రతినిధి)**100 రోజుల కార్యక్రమం జూన్ 2 నుండి సెప్టెంబర్ 9 తేది వరకు "ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పలు సామూహిక పర్యావరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది .వృక్షారోపణ కార్యక్రమాలు: పచ్చదనం పెంపొందించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున వృక్షారోపణ చేపట్టబడింది.ఇంటింటి ఎరువుల తయారీపై అవగాహన: ఇంటి వద్దే వ్యర్థాలను ఎరువుగా మార్చే పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు.విద్యార్థులతో అవగాహన ర్యాలీ: తడి పొడి చెత్త వేరుచేయాల్సినఅవసరాన్ని తెలియజేస్తూ, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.జంతువుల జనన నియంత్రణ ఏబీసీ కార్యక్రమం : వీధి కుక్కల జనాభా నియంత్రణకు మద్దతు ఇచ్చే విధంగా జంతు సంక్షేమంపై దృష్టి.ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా కమిషనర్ నాయకత్వంలో, స్వయం సహాయ సంఘాల సభ్యులు , ఎస్ హెచ్ జీమునిసిపల్ సిబ్బంది. నిజాంపేట్ పౌరులు పాల్గొన్నారు..





# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన

## కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - జూన్ 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ బాచుపల్లి పరిధిలోని 18 వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ రోడ్ నెం .7ఏ, రోడ్ నెం .7బి సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. మున్సిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 35,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు కాలనీ కొరకు మరి కొన్ని మౌలిక సదుపాలయ కొరకు హన్మంతన్నకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ రాజేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు షబీర్, శ్రీనివాస్, కావ్య, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, జితేందర్ రెడ్డి, రాజ్ కుమార్, హనుమంత్, నవీన్ కుమార్, జిత్తు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి ప్రాంతం గులాబీ మయంగా మారింది. మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇక్కడి ప్రాంతం అభివృద్ధి పట్ల మంచి విజన్ తో ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. సమస్య ఉందని తెలిస్తే తానే రంగంలోకి స్వయంగా దిగి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు మల్కాజిగిరి నియోజకవర్గానికి రావడం ప్రజలందరి అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో బి ర్ ఎస్ సీనియర్ నాయకులు వీరేశం యాదవ్,పరశురాం రెడ్డి,వెంకన్న,సైదులు,ఖలీల్,నర్సింగ్ రావు,శ్రీనివాస్ గౌడ్,చిన్న యాదవ్,శ్రీనివాస్,గణేష్,సుధాకర్,కోటేష్, శ్రీకాంత్,నవీన్,బంటి, కోటేశ్వర్ ,బాబు,కుమార్,రాములు,రజని,జ్ఞానేశ్వర్,రవీందర్,వెను యాదవ్,కృష్ణ యాదవ్,లక్ష్మణ్,రాజు,శ్రీకాంత్ యాదవ్,శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,మధు గౌడ్,హేమంత్,సత్యనారాయణ,కుమార్,నవనీత,సులోచన, యాదమ్మ,సురేష్,బాలకృష్ణ,ఫరీద్,విఠల్,భాస్కర్,అరుణ్ కుమార్ తోపాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

**రాజేంద్రనగర్, జూన్ 17 (నవభూమి) :** శంషాబాద్ మున్సిపాలిటీ లోని గొల్లపల్లి లో ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు మెరుగైన విద్య అందించాలని మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లిలో ప్రాథమిక పాఠశాలలో మాజీ కౌన్సిలర్ అశోక్, ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు చెప్పి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్ లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం సైతం గా అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు మోజులో పడి వాటిలో జాయిన్ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి, జిట్టేసిద్దులు, గణేష్, చిక్రి శేఖర్, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నవీన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మైనింగ్, కార్మిక శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మైనింగ్ కార్మిక శాఖ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి నగరంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై వారు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు లకన్ సింగ్, ఉద్యానంద్, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్, తివారీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** జిన్నారం మండలం ఊట్ల గ్రామలోని అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రతిభ, అంగన్ వాడి టీచర్ నాగలక్ష్మి, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి డివిజన్‌లో స్పెషల్ శానిటైజేషన్ అవగాహన ర్యాలీ

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు గాను అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలు భ్రమరాంబికా నగర్, విమలా దేవి నగర్ , విష్ణుపురి , శివపురి, రాజీవ్ గాంధీ నగర్ తదితర కాలనీ లలో పాదయాత్ర ద్వారా వర్షా కాలంలో ఇబ్బందికి గురి కాకుండా వ్యర్థాలని తొలగించడం జరిగింది. పలు చోట్ల సిల్ట్ ను, క్రుంగి పోయిన మాన్ హోల్స్ ను రిపేర్ చెయ్యాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్దపీట

## రాజేందర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## 25 వార్డులకు రూ.11 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**రాజేంద్రనగర్, జూన్ 17 (నవభూమి) :** శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పట్టణంలో కమిషనర్ సుమన్ రావు ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ 25 వార్డులలో 11 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు, బిటి రోడ్లు, కమిటీ హాల్ లకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు జీవితంలో ఆదరణ భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డులు నాలుగు నూతన పథకాల ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ సంక్షేమ పథకాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు చేరవేసే బాధ్యత వ్యవసాయ అధికారులు నని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, నీరటి రాజు, కే చంద్ర రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, చెన్నం అశోక్, జాంగిర్ ఖాన్, సంజీవ్ యాదవ్, వై కుమార్, అజయ్, తోకల మురళి యాదవ్, అంజద్ భాయ్, నందు, సంతోష్ గౌడ్, జలపల్లి నరేందర్, శ్రీనివాస్ గౌడ్, బద్రునాయక్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆటోపర్మిట్ల దందాకు తెరలేపిన ప్రభుత్వం : జేఏసీ నేతలు

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో ఉపాధి దెబ్బతిని తమ కుటుంబాలను పోషించుకోలేక ఎంతో మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆర్థికంగా ఆదుకోలేని రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌లో కొత్తగా ఆటో పర్మిట్లు ఇచ్చి అక్రమ దందాకు పాల్పడుతుందని తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ యూనియన్స్ జేఏసీ నేతలు ఆరోపిం చారు. మంగళవారం హైదర్ గూడలోని ఎన్ ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో యూనియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రవిశంకర్ అల్లూరి మాట్లాడుతూ ఆటోలు నడవక గిరాకీలు దెబ్బతిని ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో మరిన్ని ఆటోలకు పర్మిట్లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఆటో పర్మిట్ జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కొత్త ఆటో పర్మిట్ల పేరిట కొన్ని ఆటోడ్రైవర్ల సంఘం నేతలు ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందం చేసుకుని కొత్త ఆటోలకు పర్మిట్లను తీసుకువచ్చి ఆటో డ్రైవర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న ఆటోలు నడవడం లేదంటే కొత్త ఆటోలు ఎందుకు అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఆటోడ్రైవర్లను ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునేలా చేసిందని ఆరోపించారు. ఎల్పీజీ, సీఎన్జీ ఎలక్ట్రిక్ ఆటోలు పాత పర్మిట్ల స్థానంలోనే ఇవ్వాలని అన్నారు. ఎలక్ట్రిక్ చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఎలక్ట్రికల్ ఆటోలపై 50 శాతం సబ్సిడీ ఇచ్చి జాతీయ బ్యాంకులతో రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనాన్సర్లు, డీలర్ల బెదిరింపులు, దోపిడీలు అరికట్టాలని, ఏటా రూ.12 వేల హామీని ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి అమలు చేసి ఆటోడ్రైవర్లకు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాచుపల్లి చౌరస్తా నుంచి మల్లంపేట్ కమాన్ వరకు ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్‌లను వెంటనే తొలగించాలి

## ఆకుల సతీష్ టీమ్











**కుత్బుల్లాపూర్ - జూన్ 17:(నవ భూమి ప్రతినిధి)** బాచుపల్లి చౌరస్తా నుంచి మల్లంపేట కమాన్ వరకి ఐదు భారీ హోర్డింగ్స్ మున్సిపల్ అనుమతులు లేకుండా ఏ విధంగా నిర్మాణం చేశారు. అక్రమ హోర్డింగ్స్‌ తక్షణమే తొలగించాలి. ఓన్లీ ఆర్ అండ్ బి అనుమతులు చెల్లవు. హోర్డింగ్స్ ఏర్పాటు చేయడానికి పిల్లర్స్ పోల్ నిర్మాణం కోసం మున్సిపల్ అనుమతి తీసుకోవాలి కార్పొరేషన్ కి టాక్స్ తప్పనిసరిగా చెల్లించి అనుమతులు తీసుకోవాలిగత రెండు సంవత్సరాల నుంచి కొత్త హోర్డింగ్స్ ఏర్పాటు కి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వులు కలవు

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రియాంక అలా



**హైదరాబాద్ జూన్ 17 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన డాక్టర్ ప్రియాంక అలా (ఐఏఎస్) మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి: తెలంగాణ రాష్ట్రాన్ని ఒక పక్క అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం తమ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు డబుల్ బెడ్ రూం ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు కల్పించలేక పోయిందని ప్రశ్నించారు. ఇవాళ(మంగళవారం) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రాన్ని మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడారు.